www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 13 ఏప్రిల్ 2025

5

తూర్పుగోదావరి

బకాయి డిఎలను విడుదల చేయాలి

ప్రజాశక్తి - చాగల్లు

బకాయి డిఎలను విడుదల చేయాలని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. సంఘం సమావేశం అధ్యక్షులు కోడి నాగేశ్వరరావు అధ్యక్షతన శనివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రీడింగ్ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమావేశ మందిరానికి విద్యుత్ ఏర్పాటు చేయాలన్నారు. సంఘం బలోపేతానికి అధిక సంఖ్యలో సభ్యు లను చేర్చుకోవాలని ప్రభుత్వం బకాయి ఉన్న డిఎ, డిఆర్‌లను వెంటనే విడుదల చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కెఎస్ఎన్.మూర్తి, కోశాధికారి ఆత్మారి రామారావు, ఉపాధ్యక్షుడు దేగల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు, వెత్సా గంగాధర్, పి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

ఇంటర్‌లో జిల్లాకు మెరుగైన స్థానం

- జూనియర్ ఇంటర్‌లో 4, సీనియర్ ఇంటర్‌లో 5వ స్థానం
- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 43 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాకు మెరుగైన స్థానం దక్కింది. జూనియర్ ఇంటర్‌లో రాష్ట్ర స్థాయిలో జిల్లా 5వ స్థానం, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 4వ స్థానం సాధించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత ఆశించన స్థాయిలో రాలేదు. ప్రభుత్వ కళాశాలల్లో జూనియర్ ఇంటర్‌లో 43 శాతం, సీనియర్ ఇంటర్‌లో 64 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సోషల్ వెల్ఫేర్ కళాశాలల్లో కొంత ఆశాజనకమైన ఫలితాలు వచ్చాయి. ప్రథమ సంవత్సరానికి 93 శాతం, ద్వితీయ సంవత్సరం 97 శాతం చొప్పున ఉత్తీర్ణత నమోదైంది.

ప్రథమ సంవత్సరం పరీక్షలకు 17,738 మంది హాజరు కాగా 15,508 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 17,522 మంది హాజరు కాగా 15,322 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం 2,118 మంది విద్యార్థులు హాజరు కాగా 915 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1,632 మంది హాజరు కాగా 1038 మందిఉత్తీర్ణత సాధించారు ఎయిడెడ్ కళాశాలల నుంచి ప్రథమ సంవత్సరం విద్యార్థులు 148 మంది పరీక్షలకు హాజరు కాగా 37

మంది ఉత్తీర్ణత సాధించారు. కేవలం 25 శాతం పాస్ పర్సంటేజీ నమోదైంది. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 72 మంది హాజరు కాగా 31 మంది హాజరయ్యారు.43 శాతం పాస్ పర్సంటేజీ నమోదైంది. ఎపి సోషల్ వెల్ఫేర్ కళాశాలల నుంచి ప్రథమ సంవత్సరం విద్యార్థులు 431 మంది హాజరుకాగా 399 మంది ఉత్తీర్ణులయ్యారు. 93 శాతం పాస్‌పర్సంటేజీ నమోదైంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 362 మంది పరీక్షలకు హాజరు కాగా 351 మంది ఉత్తీర్ణులయ్యారు. 97 శాతం పాస్ పర్సంటేజీ నమోదైంది. హైస్కూల్ ప్లస్ విద్యార్థులు ప్రథమ సంవత్సరం పరీక్షలకు 454 మంది హాజరు కాగా 156 మంది ఉత్తీర్ణత సాధించారు 34 శాతం పాస్ పర్సంటేజీ నమోదైంది. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 269మంది హాజరు కాగా 160 మంది ఉత్తీర్ణులయ్యారు. 59 శాతం పాస్ పర్సంటేజీ నమోదైంది. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ కళాశాలల నుంచి ప్రథమ సంవత్సరం పరీక్షలకు 16487 మంది పరీక్షలకు హాజరు కాగా 1400 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు 85 శాతం పాస్ పర్సంటేజీ నమోదైంది. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 15187 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 13752 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 91 శాతం పాస్ పర్సంటేజీ నమోదైంది.

రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ ఎన్ఎస్‌విఎల్ నరసింహం తెలిపారు. సీనియర్ ఇంటర్ బైపిసిలో జె.సౌమ్య శాలిని 982 మార్కులు సాధించిందన్నారు. ఆర్ట్స్ గ్రూపులో 971 మార్కులతో వి.శ్రీలక్ష్మి, ఎంపిసి గ్రూపులో 970 మార్కులతో ఎం.ప్రవల్లిక, ఎంపిహెచ్‌డబ్ల్యు గ్రూపులో 965 మార్కులతో పి.దుర్గా ప్రసన్న ఉత్తమ మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో 454 మార్కులతో ఎన్.ఇందు, బైపిసిలో 412 మార్కులతో కె.విజయలక్ష్మి, సిఇసిలో 456 మార్కులతో పి.శేషదుర్గాశైలజ, ఒకేషనల్ కంప్యూటర్ సైన్స్‌లో 483 మార్కులతో కె.అరుణ, ఎంటిఎల్‌లో 481 మార్కులతో ఒ.లక్ష్మీసంధ్య, ఎంపిహెచ్‌డబ్ల్యులో 475 మార్కులతో ఎస్.కావ్యాంజలి రాణించారాన్నరు.జనరల్ విభాగంలో జూనియర్ ఇంటర్‌లో 363 మందికి 201 మంది, సీనియర్ ఇంటర్‌లో 353 మందికి 247 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఒకేషనల్ విభాగంలో ప్రథమ సంవత్సరం 359 మంది 225 మంది మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ద్వితీయ సంవత్సరం 290 మందికి 210 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పి.త్రినాథరాజా, ఎజిఎంసి బి.రామకృష్ణ, అధ్యాపకులు అభినందించారు.

చీకట్లు నింపిన విద్యుత్

కరెంట్ షాక్‌కు ముగ్గురు బలి

కాపవరం రైసు మిల్లులో ఘటన

ప్రజాశక్తి - కోరుకొండ

అందరి ఇంటా వెలుగులు నింపే విద్యుత్... ఆ కార్మికుల కుటుంబాల్లో మాత్రం చీకట్లను చిమ్మరించింది. పొట్ట కూటికోసం కూలి పనికి వెళ్లిన ముగ్గురు కార్మికులను తిరిగి రాని లోకాలకు పంపించేసింది. ఆ కుటుంబాలను అంధకారంలోకి నెట్టేసింది. విద్యుదాఘాతానికి గురై ముగ్గురు కార్మికులు మరణించిన విషాదకర ఘటన కోరుకొండ మండలం కాపవరం గ్రామం శనివారం చోటు చేసుకుంది.

కాపవరం గ్రామానికి చెందిన ఆకుల శ్రీరామ్, జాజుల వెంకటేశ్వరరావు, బలసాని అన్నవరం స్థానికంగా ఉన్న రైసు మిల్లులో కార్మికులుగా పని చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఎప్పటిలాగే శనివారం ఉదయం వారు పనికి వెళ్లారు. హైడ్రాలిక్ కన్వేయర్ బెల్టు మీదుగా ధాన్యం లోడు పనికి ఉపక్రమించారు. ఈ సమయంలో కన్వేయర్ 11 కెవి విద్యుత్ తీగలకు తగలగడంతో షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు గాయాలపాలయ్యారు. దీంతో ఆ ప్రాంతంలో విషాదం నెలకొంది. మృతుల

ఘటనా ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ బత్తుల

కార్మికుల మృతదేహాలు

కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో విషాదకర వాతావరణం నెలకొంది. ఇంటి యజమానులకు కోల్పోవడంతో కుటుంబాలు రోదిస్తున్న తీరు అందర్నీ కంటతడి పెట్టించింది.

ఎంఎల్ఎ, మాజీ ఎంఎల్ఎ పరామర్శ

విషయాన్ని తెలుసుకున్న రాజానగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. బాధితులతో మాట్లాడి ఓదార్చారు. ప్రభుత్వం తరుపున సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. రైస్ మిల్ యాజమాన్యం ఒక్కొక్క మృతుని కుటుంబానికి రూ.15 లక్షల నష్టపరిహారం ఇవ్వడానికి పెద్దల సమక్షంలో అంగీకరించిందన్నారు. ప్రమాద విషయమై సమగ్ర విచారణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అలాగే మాజీ ఎంఎల్ఎ జక్కంపూడి రాజా బాధితులను పరామర్శించారు. ఈ ఘటన బాధాకరమన్నారు. ప్రభుత్వం, విద్యుత్ శాఖ, రైస్ మిల్ యజమాన్యం పూర్తి బాధ్యత వహించాలన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని, చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

వక్ఫ్ సవరణకు వ్యతిరేకంగా ర్యాలీ

ప్రజాశక్తి- కడియం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ సవరణ చట్టం-2024 రాజ్యాంగ విరుద్ధంగా ఉందని, ఈ చట్టం ముస్లిముల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఉందని కడియం మస్జిద్ ఏ కౌసర్ కమిటీ ప్రెసిడెంట్ షేక్ సలీం అన్నారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు కడియం మండలంలోని ముస్లిం ఐక్యవేదిక సభ్యులు వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ శనివారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. కడియం మసీదు నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వక్ఫ్ సవరణ బిల్లును తిరస్కరిస్తూ అసెంబ్లీలో తీర్మానం

నిరసన తెలుపుతున్న ముస్లిములు

చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సెక్రటరీ సర్కార్ భాషా, ముస్లిం ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలకు ఆర్ఒ ప్లాంట్ అందజేత

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీటిని అందించే దిశగా రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ కళాశాలలోని నూతనంగా నిర్మిస్తున్న స్కూల్ ఆఫ్ కామర్స్ బ్లాక్‌లో 500 లీటర్ల సామర్థ్యం గల ఆర్ఒ ప్లాంట్‌ను రోటరీ క్లబ్ సభ్యులు విరాళంగా అందించారు. రూ.2.5 లక్షల విలువైన ఈ ప్లాంట్‌ను శనివారం ప్రారంభించారు. ఈ ప్లాంట్‌ను ఆర్‌టిఎన్ డాక్టర్ ఆర్ఎస్.చలం, ఆర్.సత్యవతి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా కళాశాల కు అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, సంస్థ కార్యదర్శి, పూర్వ విద్యార్థి శ్యామ్‌సింగ్, ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు. రోటరీ క్లబ్‌కు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలిపారు.

పాలిసెట్ ఉచిత కోచింగ్ ప్రారంభం

ఉంద్రాజవరం : ఉంద్రాజవరం మైత్రి బుద్ధ విహార్‌లో పీఠాధిపతి భంతే అనాలయో ఆధ్వర్యంలో పాలిసెట్ ఉచిత కోచింగ్ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ గన్నమని వెంకట సుబ్రహ్మణ్యం వీటిని ప్రారంభించి మాట్లాడారు. ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ఐదేళ్లుగా ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్న పీఠాధిపతి అనాలయో, శిక్షణ నిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ ఉచిత కోచింగ్‌కు 91 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు పీఠాధిపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లిన శ్రీను, బూరుగుపల్లి కళారావు, కరుటూరి విజయ్ చౌదరి, నందిన రమేష్, ఉపాధ్యాయులు మల్లిన రాజేంద్రప్రసాద్, ఆళ్ల సుబ్బారావు, గొడవర్తి సత్యనారాయణ, మద్దిపాటి రామచంద్ర మూర్తి, వల్లరి, శంకర్‌జీ, తూటే కృష్ణ, శ్రావణం తిరుపతి రావు, బెజ్జంకి రామారావు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు సీమంతం

ప్రజాశక్తి-కడియం

కడియం పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గర్భిణి నాగదుర్గకు సిఐ అల్లు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం సీమంతం చేశారు. ఈ సందర్భంగా నూతన వస్త్రాలు, పలు రకాలు పండ్లు, మిఠాయిలు, పువ్వులు, గాజులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నాగ దుర్గాప్రసాద్, ధనలక్ష్మి ప్రసన్న, హెడ్ కానిస్టేబుల్స్ సురేష్‌బాబు, వెంకటరమణ, శ్రీనివాస్, ప్రశాంత్ కుమార్, సురేష్‌కుమార్, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

నేడు, రేపు ఆస్తిపన్ను చెల్లింపులకు కౌంటర్లు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆస్తిపన్నుల చెల్లింపుల కోసం ఆదివారం, సోమవారం సెలవు దినాలైనప్పటికీ నగరపాలక సంస్థ కార్యాలయంలో కౌంటర్లు తెరిచే ఉంటాయని కమిషనర్ కేతన్‌గార్గ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ఇంటిపన్ను, ఖాళీ స్థలాల పన్నులు రెండు వాయిదాలు ఏకమొత్తముగా ఏప్రిల్ 30లోగా చెల్లించిన వారికి ఆస్థిపన్నులో 5శాతం రాయితీ ఉంటుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

ఇంటర్‌లో తిరుమల ప్రభంజనం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఇంటర్ ఫలితాల్లో తిరుమల జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించారని తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో 470కి 467 మార్కులు ఐదుగురు విద్యార్థులు యు.విరోనిక, ఎం.హర్షిత, ఎస్.తేజ, జి.రాజవీవన్‌తేజ, ఎ.వీరవెంకటసాయి లిఖి సాధించారని తెలిపారు. 466పైన 31 మంది, 464 పైన 369 మంది, 460పైన 1,086 మంది, 450 పైన ప్రతి ఇద్దరిలో ఒకరికి అనగా 2,133 మంధి మార్కులు సాధించారని తెలిపారు. 99.20 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. బైపిసి విభాగంలో 440కి 436 మార్కులు 11 మంది విద్యార్థులు కె.సుప్రియ, ఎ.శ్రీరామ తేజస్విని, సిహెచ్.నేహగ్రేస్, జి.మోహనరూప, జె.భవిత, కె.గాయత్రి, టి.సరయు. బి.యశశ్విని, షేక్, షమీన, ఆర్.వీరగంగ నాగేంద్ర, పి.ప్రణవ్‌సాయిగణేష్ సాధించారని తెలిపారు. 435పైన 32 మంది, 433పైన 91 మంది, 430 పైన 167 మంది, 400 పైగా 463 మంది సాధించారని తెలిపారు. 99.47 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు.

జూనియర్ ఇంటర్ టాపర్స్‌లో తిరుమల యాజమాన్యం

సీనియర్ ఇంటర్ ఎంపిసిలో 1000 మార్కులకు 991 మార్కులు ఏడుగురు ఎం.ప్రియహాసిని, సిహెచ్.హరిసూర్య, పి.పవిత్ర, కె.మానస, ఎం.లేఖన, ఎస్.సాయిలిఖిత, పి.ధాత్రికావ్యశ్రీ సాధించారని తెలిపారు. 23 మంది విద్యార్థులకు 990 మార్కులు, 331 మంది విద్యార్థులకు 985 మార్కులు పైన, 791 మంది విద్యార్థులకు 980 మార్కులు పైన, 2,151 మంది విద్యార్థులకు 960 మార్కులు పైన సాధించారన్నారు. 99.98 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. బైపిసి విభాగంలో 1000 మార్కులకు షేక్ ఫాతిమున్నీసా బేగం 991 మార్కులు,

సీనియర్ ఇంటర్ టాపర్స్‌లో తిరుమల యాజమాన్యం

పి.నాగవైష్ణవి, సిహెచ్‌విడి.రేణుక, ఎన్, వైష్ణవి, బి.హర్షిత, ఎన్.మణి, జి.రితిక 990 మార్కులు సాధించారని తెలిపారు. 108 మంది విద్యార్థులు 980పైనా, 204 మంది విద్యార్థులు 970 పైన, 297 మంది విద్యార్థులు 950 మార్కులుపైన సాధించారన్నారు. నూరు శాతం ఉత్తీర్ణత పొందారన్నారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమల రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ జి. సతీష్ బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్‌లో 'గ్రేఫియర్స్' సత్తా

ప్రజాశక్తి - గోపాలపురం

ఇంటర్ ఫలితాల్లో దొండపూడిలోని గ్రే ఫియర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపల్ తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 150 మందికి 149 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 977 అత్యధిక మార్కులు వచ్చాయన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 165 మంది విద్యార్థులకు గాను 151 మందు ఉత్తీర్ణులైనట్లు 91.51 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో 449 మార్కులు వచ్చాయన్నారు.

శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో పి.సత్యవసంత ఎంపిహెచ్‌డబ్ల్యు లో 957 మార్కులు సాధించారని కరస్పాండెంట్ కెఎస్‌డి.ఆశీర్వాదం తెలిపారు. 301 మంది విద్యార్థులకు 260 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. 86.4 ఉత్తీర్ణత శాతం నమోదైందన్నారు. జూనియర్ ఇంటర్‌లో 290 మందికి 209 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. 72.1 ఉత్తీర్ణత శాతం నమోదైందన్నారు.

ఆదిత్య విజయకేతనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఇంటర్ ఫలితాల్లో రాజమండ్రి ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్‌పి.గంగిరెడ్డి తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో షేక్ అసిన్ 991, గౌరిపాటి అంకిత 989, బి.నందకిషోర్ 988, ఎం.భవ్యవర్షిణి, పివిఎస్ఎన్. శివాంజలి 987, కెపిఎస్.హర్షిణి, బి.విజయ సాయి, జి.ఇందిరప్రియ 985 మార్కులు సాధించారన్నారు. బైపిసిలో పి.సింధు 988, ఎన్‌విఎస్.వర్షిణి, వై.దేవిశ్రీలక్ష్మి 983, ఎంఇసిలో ఎన్ఎన్‌డి.చంద్రిక 980, ఎం.బాలత్రిపురసుందరి 976 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్

షేక్ అసిన్(991)

ఎంపిసిలో 470 మార్కులకు కెబి.వెంకటేశ్వరరావు 466, కె.గంగోత్రి, యు.నవ్యశ్రీ, జికె.అమృతసాయిమల్లిక, బి.దుర్గాప్రసాద్, కె.చాతుర్య 465, బైపిసిలో 440 మార్కులకు ఎ.కాంచన 432, వికె.చంద్రవర్షిణి 431, ఎంఇసిలో 500 మార్కులకు ఆర్ఎస్.అవినాష్, జి.శివపార్వతిలకు 490 మార్కులు, ఆరుషా మహాదేవ్ 489 మార్కులు సాధించారని తెలిపారు. అధిక శాతం మంది విద్యార్థులు 90శాతానికి పైగా మార్కులు సాధించారని ప్రిన్సిపల్ పి.సత్యనారాయణ తెలిపారు. విద్యార్థుల విజయానికి దోహద పడిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఆదిత్య విద్య సంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి అభినందించారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సత్తా..

ఇంటర్ పరీక్షల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులూ సత్తా చాటారు. కార్పొరేట్‌కు ధీటుగా మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

గోకవరం : ఇంటర్ ఫలితాల్లో కామరాజుపేట హైస్కూల్ ప్లస్ విద్యార్థినిలు మరిచెట్ల హారికా నాగసాయి 924, కొప్పుల ప్రణీత(903) మార్కులు సాధించి సత్తా చాటారు. మొదటి సంవత్సర ఫలితాల్లో పెనుగొండ సత్య సూర్యశ్రీ 410, గౌతు శ్రీలక్ష్మి403 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఈశ్వరీదేవి విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ ఛైర్మన్ రాధాకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉంద్రాజవరం : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ బాలికల కళాశాలలో 58 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం కె.మాణిక్యాలరావు తెలిపారు. 12 మందికి 8 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంపిసిలో 1000 మార్కులకు 946 మార్కులతో ఎంబిడి.శిరీష ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. సిఇసిలో జి.తన్విక 1000 మార్కులకు 815 మార్కులు సాధించిందన్నారు.

శిరీష(946)

తన్విక (815)

ఛాగల్లు : ప్రభుత్వ ఎస్‌విఆర్‌కె జూనియర్ కళాశాలలో 85.5 శాతం ఉత్తీర్ణత సాధించామని ప్రిన్సిపల్ పావని తెలిపారు. 55 మంది విద్యార్థులకు 47 మంది ఉత్తీర్ణత పొందారన్నారు. జూనియర్ ఇంటర్‌లో 83 మందికి 43 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. 52 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. సీనియర్ ఎంపిసిలో పుష్ప లక్ష్మీకుమారి 931 మార్కులు, బైపిసిలో మనసాని లక్ష్మీమౌనిక 907 మార్కులు సాధించారన్నారు. అలాగే చాగల్లు టెన్త్ ప్లస్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు 14 మందికి 9 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 44గా ఉందని, బైపిసి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ ఆర్.వరప్రసాద్ తెలిపారు

సీతానగరం : ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాదించారని ప్రిన్సిపల్ చిక్కం దొరబాబు తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో 163 మందికి 74 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. సీనియర్ ఇంటర్‌లో 93 మందికి 65 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ గ్రూపులో బి.మోహన్‌నాగేంద్ర 948, టి.కిరణ్‌కుమార్ 874 మార్కులు, సిహెచ్.దేవి 823 మార్కులు సాధించారు. ఎంపిసిలో వై.ప్రసన్న తేజస్విని 887, సిఇసిలో ఆళ్ళ క్రాంతి 881, బి.లలితాదేవి 869 మార్కులు సాధించారని తెలిపారు.

గోపాలపురం : స్థానిక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పాఠశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎన్.నిర్మలకుమారి 980 మార్కులు సాధించింది. 64 మందికి 62 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 96.85 ఉత్తీర్ణత శాతం నమోదు చేశారని ప్రిన్సిపల్ తెలిపారు. జూనియర్ ఇంటర్ బైపిసిలో పి.నవ్యశ్రీ 430, ఎంపిసిలో వి.రోజి 446 మార్కులు సాధించారన్నారు. జూనయిర్ ఇంటర్‌లలో 74 మందికి 73 ఉత్తీర్ణులయ్యారన్నారు. 98.64 ఉత్తీర్ణత శాతం సాధించామన్నారు.

కార్టూ'నిజం'



ఆలస్యం చేస్తే నష్టాలను తెలిపేదే 'ది బ్యాలెన్స్ వితిన్'

ప్రజాశక్తి - ఉంద్రాజవరం

ఆలస్యం వల్ల కలిగే నష్టాలు, కాలం విలువను తెలుసుకునేందుకు 'ది బ్యాలెన్స్ వితిన్' పుస్తకం తప్పనిసరిగా చదవాలని పుస్తక రచయిత రామ్‌ప్రియాంక ఈడుపుగంటి అన్నారు. మండలంలోని మోర్త గ్రామానికి చెందిన రామ్ ప్రియాంక ఒండు పదుల వయస్సులోనే రెండు స్టార్టప్ కంపెనీలు స్థాపించింది, మూడు పుస్తకాలను ఇంగ్లీషులో రాసింది. మూడవ పుస్తకం 'ది బ్యాలెన్స్ విత్ ఇన్'పే ఇటీవల హైదరాబాదులో ఆవిష్కరించింది. ఇటీవల గ్రామానికి చేరుకున్న ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. దదకొండవ తరగతి ముస్సోరి ఇంటర్నేషనల్ స్కూల్‌లో, మణిపాల్ యూనివర్సిటీలో ఫైనాన్షియల్ ఎకనామిక్స్ బ్యాచిలర్ డిగ్రీ చేశానన్నారు. ఒక వ్యక్తిగా మంచి ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాలంటే, ఈ శాస్త్రాన్ని బాగా తెలుసుకోవడం ముఖ్యమన్నారు. నేటి పిల్లలు రేపటి నాయకులు అన్న నమ్మకంతో వాళ్లకు అవసరమైన నైపుణ్యాలు నేర్పించేందుకు 'ఇన్నొవేట్ క్లాస్ రూమ్స్'ను ప్రారంభించినట్లు తెలిపారు. ఆరోగ్యానికి మేలు చేసే ప్రీబయోటిక్ డ్రింక్ హార్వెస్ట్‌ను ప్రారంభించినట్లు ఆమె చెప్పారు. యుక్త వయసులో అనేక మందిని కలవరపెడుతోన్న ఆత్మనిందన, ఆలస్యపు అలవాటు, గతానికి చిత్తశుద్ధితో మానిపోవడంలో విఫలం కావడం వంటి విషయాలపై ఈ పుస్తకం స్పష్టమైన మార్గాన్ని చూపుతుందన్నారు. సామర్థ్యాన్ని వెలికి తీయడానికి, అంతర్గత సమస్యల నుంచి బయటపడటానికి, మనల్ని మనం కొత్తగా కనుగొనటానికి ఈ పుస్తకం బాగా ఉపయోగపడుతుందన్నారు. ఈ పుస్తకాన్ని ప్రతిఒక్కరూ చదవాలని అన్నారు.

ఘనంగా అచ్చిబాబు పుట్టినరోజు

ప్రజాశక్తి - కొవ్వూరు

టిడిపి కొవ్వూరు నియోజకవర్గం నాయకులు, ఆంధ్రాషుగర్స్ జెఎండి పెండ్యాల అచ్చిబాబు పుట్టిన రోజు వేడుకలు కొవ్వూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగాయి. కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, జొన్నగడ్డ సుబ్బరాయచౌదరి, కూటమి నాయకుల మధ్య ఆయన పుట్టిన రోజు కేకును కట్ చేశారు. నాయకులకు, కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్ఛాలు, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, వృద్ధుల ఆశ్రమంలో చీరలు, పండ్లు పంచారు. భోజనం అందించారు. జనసేన పార్టీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి టివి.రామారావు పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని రిక్షా కార్మికులకు ఒక్కొక్కరికి రూ.500 ఆర్థిక సాయం అందించారు. కూటమి నాయకుల చేతుల మీదుగా వీటిని

కేకు కట్ చేస్తున్న పెండ్యాల అచ్చిబాబు

అందించారు. పెండ్యాల పుట్టిన రోజును పురస్కరించుకుని రిక్షా కార్మికులకు తమ వంతుగా ఈ సాయం అదించామని రామారావు తెలిపారు. ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో నాయకులను ఒక్క తాటిపైకి తీసుకొచ్చి పార్టీ పటిష్టతకు కృషి చేశారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అచ్చిబాబు కృషి ఎనలేనిదన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో 8 మందికి గాయాలు

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెం జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది గాయపడ్డారు. ఒక కుటుంబం అన్నవరం దర్శనానికి కారులో వెళ్లి శనివారం తిరుగు పయనమయ్యారు. కారు యర్నగూడెం వద్ద పాత హెచ్‌సిసి ప్రాంతానికి వచ్చే సరికి సర్వీస్ రోడ్ వద్ద అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని పల్టీలు కొట్టుకుంటూ పక్కన పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో గోపాలపురం ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరి అరెస్ట్

రూ.50 వేల స్వాధీనం

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం ఎస్‌ఐకి క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారన్న సమాచారంతో 11న రాత్రి పదిన్నర గంటలకు రామదుర్గ వీధిలో గల ఒక డాబాలో దాడి చేసి ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. 2 సంవత్సరముల క్రితం ఇంటిని కోనాల శ్రీనివాసరెడ్డి అద్దెకు తీసుకొని క్రికెట్ బెట్టింగుకు కావలసిన టివి, ల్యాప్‌టాప్ ఫోన్ లను ఏర్పాటు చేసుకొని అసిస్టెంట్‌గా మాచవరానికి చెందిన రాళ్ల నాగబాబు ను జీతానికి పెట్టుకొని క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తున్నట్లు నిందితులు తెలిపారు. రామచంద్రపురం ఎస్‌ఐ నాగేశ్వరరావు తన సిబ్బందితో రైడ్ చేసి నిందితుల నుండి రూ.50 వేలను, 9 సెల్‌ఫోన్ లను, 1 ల్యాప్ టాప్ ను, ఒక టివి, సెట్ టాప్ బాక్స్, ఫైబర్ బాక్స్, మోటార్ సైకిల్ సీజ్ చేసి కేసు నమోదు చేశారు. నిందితులను రిమాండ్‌కు తరలించామని ఎస్‌ఐ వివరించారు. క్రికెట్ బెట్టింగ్ గురించి ఏ విధమైన సమాచారం తెలిసిన డిఎస్‌పి రఘువీర్, రామచంద్రపురం సెల్ 9440796507, లేదా సిఐ వెంకట్ నారాయణ సెల్ 94407963536, ఎస్‌ఐ నాగేశ్వరరావు సెల్ 9440796589 నెంబర్‌లకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ఏలేశ్వరం

స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎదురెదురుగా వస్తున్న మోటార్ సైకిళ్లు ఢీకొన్న సంఘటనలో గాయపడ్డ వ్యక్తి మృతి చెందినట్టు ఎస్‌ఐ ఎన్.రామలింగేశ్వర తెలిపారు. ఏలేశ్వరం గొల్లలమెట్టకు చెందిన లారీ డ్రైవర్ బుద్దాని సూరిబాబు (36) శుక్రవారం సాయంత్రం తన బైకుపై వెళుతుండగా ఎదురుగా వస్తున్న బైకు ఢీకొంది. సూరిబాబు తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ఆయన తెలిపారు. సూరిబాబు భార్య లక్ష్మీ ప్రసన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేరస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

చెత్తను తొలగించి ప్రజల ఆరోగ్యం కాపాడాలి

ప్రజాశక్తి - యానాం

స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయం వద్ద ఎఐడిఎంకె సెక్రెటరీ మంచాల సత్య సాయికుమార్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ చెత్తను వెంటనే తొలగించి ప్రజల ఆరోగ్యం కాపాడాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి డంపింగ్ యార్డ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలన్నారు. తక్షణమే డ్రైనేజీలో దోమల నివారణ మందు జల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం ప్రెసిడెంట్ నల్లా వెంకన్న, మాగాపు సుబ్బారావు, యానాం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ ఈలప్రోలు విష్ణువర్ధన్ రావు, పెసల వెంకటేష్, చెక్కల అరుణ్ కుమార్, వేగేశ్న చిన్న రాజు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి నిల్వల పరిశీలన

ప్రజాశక్తి - యానాం

తాగునీటి నిల్వలను పరిపాలనాదికారి మునిస్వామి అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ప్రజా పనుల శాఖ ఆధ్వర్యంలోని మంచినీటి చెరువుల నుండి ప్రజలకు మంచినీటి సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నల్లచెరువు 50 ఎకరాల మంచినీటి ట్యాంకులలో నీటి నిల్వలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

ఈదురు గాలులు, వర్షం

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలో పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం ఒక్కసారిగా భారీ ఈదురుగాలితో వర్షం కురవడంతో గ్రామాల్లో చెట్లు నేలకొరిగాయి. ఫ్లెక్స్ బోర్డులు, రేకుల షెడ్ల రేకులు ఎగిరిపోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ ఈదురుగాళ్ల వర్షంతో విద్యుత్ అంతరాయం కలిగింది. ఈ ఈదురుగాలి వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గండేపల్లి, మురారి, మల్లేపల్లి గ్రామాల్లో గండేపల్లి జాతీయ రహదారి పక్కనే ఒక కారుపై చెట్టు పడింది.

ఆలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి..

ప్రజాశక్తి - యానాం

భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి (మీసాల వెంకన్న) ఆలయ పున్ణనిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పుదుచ్చే ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు కోరారు. ఈ మేరకు శనివారం మల్లాడి స్వగహం వద్ద ఏర్పాటు చేసిన కార్యకర్తల, నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయ కాంపౌండ్ వాల్ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. యానాంలో ప్రధానంగా ఉన్న సమస్య డంపింగ్ యార్డ్ అని దానికి సంబంధించి తాత్కాలికంగా ఒక ప్రైవేట్ స్థలంలో కొన్ని నెలలు చెత్త డంపు చేస్తారని తెలిపారు. జూన్ ఆరో తారీకున తన పుట్టినరోజు సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా క్రికెట్ మ్యాచ్ టోర్నమెంట్, చెస్ టోర్నమెంట్‌లు జరుగుతాయన్నారు.

ఉపాధి వెతలు.. గ్యాస్ భారాలు..

గోదారి గలగలలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉపాధి కూలీలు వేతన వెతలతో ఇబ్బందులు ఎదర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉపాధి పనులకు సంబంధించిన బకాయిలు నిలిచిపోవటమే ఈ దుస్థితి కారణం. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి చట్టానికి తూట్లు పొడుస్తున్న విషయం విదితమే. సంస్కరణల పేరుతో అనేక మార్పులు తీసుకొచ్చింది. రెండేళ్ల క్రితం నూతన సాఫ్ట్‌వేర్ అమలు చేసి కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణ అంటూ సాకు చెప్పింది. దీనికి తోడుగా రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన ప్రతిసారీ ఫీల్డ్ అసిస్టెంట్లను వేధింపులకు గురి చేస్తూ అక్రమ తొలగింపులకు పాల్పడుతున్నాయి. మరోవైపు ఉపాధి చట్టానికి తూట్లు పొడిచి నెలల తరబడి కూలీలకు బకాయిలు పెట్టడం పరిపాటిగా మారింది. సమ్మర్ ఎలవెన్స్‌లకు మంగళం పలకడం, కూలీలకు కావల్సిన పనిముట్లు వారే తెచ్చుకోవాలని చెప్పడం వంటివి కూలీలకు వేదన మిగులుస్తున్నాయి. మరోవైపు ప్రాథమిక వైద్యం అందించే కిట్లు లేకపోవటతో పాముకాట్లకు, వడదెబ్బ కారణంగా మృతువాత పడటం పరిపాటిగా మారింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే ఉపాధి బకాయిలు చెల్లించటంతో పాటు పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఉపాధి కూలీలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల అడ్మిషన్లు జోరు ఈ వారం మరింత పెరిగింది. వారాంతంలో ఇంటర్ ఫలితాలు వెల్లడైన విషయం విదితమే. విద్యా సంవత్సరం త్వరగా ప్రారంభం కావటంతో ప్రైవేట్ కాలేజీలలో మరింత జోష్ పెరిగింది. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న కొన్ని కార్పొరేట్ కళాశాలల నుంచి పిఆర్‌ఒల పేరుతో ప్రతినిధులు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రవేశాలకు ఆహ్వానం పలుకుతున్నాయి. విద్యార్థుల వివరాలు, ఫోన్ నంబర్లు, చిరునామాలు సేకరించి కళాశాలలకు రావాలని కోరారు. కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఇంటింటికీ వెళ్లి బ్రోచర్లు అందించి, ఫీజు రాయితీలు కూడా ఇస్తామని హామీలు గుప్పించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్వాన్సుల రూపంలో కొంత మొత్తం నగదు కట్టించుకొని సీటు రిజర్వు చేయిస్తున్నట్టు సమాచారం. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు వెలువడిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలకు పంపిస్తారనే ఆశాభావం అధ్యాపకులలో వ్యక్తవముతోంది. .

వినియోగదారులపై బండ భారం

కేంద్ర ప్రభుత్వం వంటగదిలో చిచ్చుపెట్టడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఒకే సారి రూ.50 పెంచటతో ప్రస్తుతం 14 కేజీల సిలిండర్ ధర రవాణా ఛార్జీలతో కలిపి సుమారు రూ.950కి చేరింది. గత ఏడాది ఎడా పెడా సిలిండర్ ధరలు పెంచినప్రభుత్వం ఎన్నికల ముందు ధరలు తగ్గించి ప్రజలను మభ్యపెట్టిందనే అభిప్రాయం వినియోగదారులలో వ్యక్తమవుతోంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత సిలిండర్ ధరలు నిబంధనల చట్రం వెంటాడింది. ఫలితంగా అర్హులకు సైతం ఉచితం అందని ద్రాక్షలా మారింది. తాజా ధరల పెంపు తమకు సంబంధం లేదనటంపై విమర్శలు విన్పిస్తున్నాయి. ఇప్పటికే నిత్యావస సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గడిచిన 10 నెలలో ధరల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మరోవైపు వంటగ్యాస్ ధర పెంపు గోరుచుట్టుపై రోకలిపోటులా మారుతోంది. పాలకులుఇప్పటికైనా స్పందించి ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

మొక్కుబడిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఏర్పాటైన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మొక్కుబడిగా సాగుతోంది. కొన్ని మండలాలల్లో వరికోతలు ఇప్పటికే 50 శాతం పూర్తయిన విషయం విదితమే. మరి కొన్ని మండలాల్లో ఇప్పటికీ 10 శాతం కూడా పూర్తికాలేదు. రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించిన విషయం విదితమే. అయితే సాంకేతిక సమస్యలు, గోనె సంచుల సరఫరా వంటి సమస్యలు ఆదిలోనే హంసపాదులా మారాయి. మరోవైపు అక్కడక్కడా కురుస్తున్న వర్షాలు గోరుచుట్టుపై రోకలి పోటులా మారింది. రైతన్నల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో దళారులను ఆశ్రయించక తప్పడం లేదు. ప్రభుత్వ మద్దతు ధరకు క్వింటాకు రూ.300 తక్కువగా విక్రయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపాలనే రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

సంస్మరణ సభలో పాల్గొన్న మంత్రి, ఎంఎల్, మాజీలు.

'గట్టి'కి ఘన నివాళి

ప్రజాశక్తి- కడియం

కడియపులంక మాజీ సర్పంచ్ గట్టి సత్య నారాయణమూర్తికి పలువురు ఘనంగా నివాళులర్పించారు. గట్టి సంస్మరణ సభ శనివారం బుర్రిలంకలో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్, ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్, మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషారావు తదితరులు హాజరయ్యారు. గట్టితో వారికి గల అనుబంధాన్ని అందరితీ పంచుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా కడియం, ఆలమూరు, రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం మండలాలకు చెందిన అనేకమంది నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

దాతలు ముందుకు రావాలి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

పేదలను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని ధర్మవరం పంచాయతీ కార్యదర్శి బి.కామరాజు పేర్కొన్నారు. శనివారం సదా మీ సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతినెల నిరుపేద విద్యార్థులకు అందించే పౌష్టికాహార కిట్లను ఆయన అందజేశారు.

స్వామివారికి చక్రస్నానంనిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా వెంకన్న చక్ర స్నానం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ భూ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు భాగంగా ఆదివారం స్వామి వారి చక్ర స్నానం ఘనంగా నిర్వహించారు. స్వామివారిని ఆలయం నుంచి ఊరేగింపుగా గౌతమి గోదావరి నదికి తీసుకు వెళ్లి పుష్కరాల రేవులో స్వామి వారికి చక్రస్నానం నిర్వహించారు. శనివారం కావడంతో అత్యధికంగా యాత్రికులు పాల్గొన్నారు.

బాల బాలాజీ స్వామి ఆదాయం రూ.2.26లక్షలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానానికి వివిధ విభాగాల ద్వారా శనివారం రూ.2,26,303 ఆదాయం సమకూరిందని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు. ఇందులో శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.10,116, నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.82,254 ఆదాయం సమకూరిందన్నారు 3,500 మంది యాత్రికులు స్వామివారిని దర్శనం చేసుకోగా 1,800 మంది అన్న ప్రసాదం స్వీకరించారన్నారు

ఇంటర్‌లో పెరిగిన ఉత్తీర్ణతా శాతం

ప్రజాశక్తి - అమలాపురం

ఇంటర్ ఫలితాల్లో జిల్లాలో ఉత్తీర్ణతా శాతం పెరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి సోమశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ విద్యా మండలి విడుదల చేసిన పరీక్ష ఫలితాలలోఉత్తీర్ణత శాతం జిల్లాకు సంబంధించి ప్రథమ సంవత్సరంలో 63, ద్వితీయ సంవత్సరం 78 గా ఉందని ఆయన తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది ప్రథమ సంవత్సరం ఉత్తీర్ణత గత ఏడాది ఉత్తీర్ణత శాతము కంటే 3 శాతం, ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత శాతం గత ఏడాది కంటే 6 శాతం పెరిగిందన్నారు. రాష్ట్రంలోని జిల్లాల యొక్క స్థానములలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రథమ సంవత్సరం విషయంలో గత ఏడాది 17వ స్థానంలో ఉండగా ఈ ఏడాది 16వ స్థానంలో ఉందన్నారు. ద్వితీయ సంవత్సరం విషయంలో గత ఏడాది 17వ స్థానంలో ఉండగా ఈ ఏడాది 19వ స్థానంలో ఉందన్నారు.. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం విద్యార్థులు 13 నుంచి 22వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. సప్లిమెంటరీ ఎగ్జామినేషన్స్ మే 12వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు ఉదయం, మధ్యాహ్నం నిర్వహిస్తారన్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు రెండు సెషన్స్‌లో నిర్వహిస్తారన్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణులయి, కొన్ని సబ్జెక్ట్స్‌లో మార్కులు తక్కువ వస్తే బెటర్ మెంట్ పద్ధతిలో పరీక్ష ఫీజు చెల్లించడానికి తప్పిన విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించడానికి 15వ తేదీ నుంచి 24వ తేదీ లను ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రకటించిందన్నారు. సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు మే 28 వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు జిల్లాల ముఖ్య కేంద్రములలో మాత్రమే నిర్వహిస్తారన్నారు.

ప్రభుత్వ కాలేజీ విద్యార్థికి 982 మార్కులు

ప్రజాశక్తి - రామచంద్రపురం



వెంకటేష్

పట్టణంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో చల్ల వెంకటేష్ 982 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. పలివేల జ్ఞానాభి షిక్త 941 మార్కులతో ద్వితీయ స్థానం సాధించిందని, మోర్త రామ్ చరణ్ తేజ 850 మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ వివరించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బందం అభినందించారు.

పాత్రికేయులపై కేసులు ప్రజాస్వామ్య విలువలకు విఘాతం

ప్రజాశక్తి - అంబాజీపేట

పాత్రికేయులపై అక్రమ కేసుల నమోదు ప్రజాస్వామ్య విలువలకు, పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తుందని ఎపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కోశాధికారి మట్టపర్తి శ్రీనివాస్ అన్నారు. అంబాజీపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనంజయరెడ్డితో పాటు మరో ఆరుగురిపై పెట్టిన ఆక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని రాష్ట్ర కోశాధికారి శ్రీనివాస్‌తో పాటు తాజా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పళ్ల సూర్యప్రకాశరావు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ది అంబాజీపేట జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు సంఘీభావం తెలిపారు. పల్నాడు జిల్లాలో జరిగిన హత్యోదంతంలో దోషులను శిక్షించాల్సింది పోయి, వార్త కవర్ చేసిన సాక్షి జర్నలిస్టులపైనా, మీడియాపైనా,కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. వార్తలో పేర్కొన్న విషయాలలో నిజానిజాలను ఖరారు చేసుకుని నిందితులపై చర్యలు తీసుకోవడం మాని, పాత్రికేయులపై కేసులు పెట్టడం అన్యాయమన్నారు. జర్నలిస్టులపై నమోదైన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సిఎన్.మూర్తి, ఐపి.కుమార్, మాలే దుర్గా ప్రసాద్, జల్లి విక్టర్ కుమార్, దంగేటి సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో ముద్రగడ గిరిబాబు పర్యటన

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

మండలంలోని పోతులూరులో వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు శనివారం పర్యటించారు. గిరిబాబుకు వైసిపి నాయుకులు, కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలను అభిమానులను కలిసిన అనంతరం గిరిబాబు మాట్లాడుతూ అందరూ రాజకీయంగా తనను ముందుకు తీసుకువెళ్లి ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గంలో కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని గ్రామాల్లో పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసి మళ్లీ అధికారంలోకి వచ్చేవరకు పార్టీకి కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోళ్ల క్రాంతి సుధాకర్, సర్పంచ్ బోండి రాంబాబు, శెట్టి సత్తిబాబు, చక్కపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చిన్నారికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానం సాధించిన చిన్నారి హేమాక్షిక రెడ్డి

మండలంలోని జొన్నాడకి చెందిన మేడపాటి నాగేంద్ర సత్యనారాయణ రెడ్డి, మల్లేశ్వరి దంపతుల కుమార్తె హేమాక్షిక రెడ్డి(2) 108 ఫ్లై కార్డులను అతి తక్కువ సమయంలో గుర్తించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ 2025లో చోటు దక్కించుకున్నట్లు చిన్నారి తల్లిదండ్రులు శనివారం తెలియజేశారు. రెండు ఏళ్ళ కన్నా చిన్న వయసులో 4 నిమిషాల, 44 సెకండ్లలో పండ్లు, జంతువులు, శరీర భాగాలు, పక్షులు, వాహనాలు, ఇతర వస్తువులతో కూడిన 108 ఫ్లై కోడ్లను గుర్తించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో 'ఐబిఆర్ అచీవర్' అనే అవార్డును చిన్నారి హేమాక్షిక రెడ్డి దక్కించుకుందన్నారు. ఇంతటి చిన్న వయసులో అత్యంత ప్రతిభను కనబరిచినందుకు చిన్నారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తెలియజేసిన పరిజ్ఞానంతో ఇంతటి ప్రతిభను కనబరిచిన చిన్నారిని పలువురు గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం స్థానిక సీనియర్ నాయకులు తాడి శ్రీనివాస్ రెడ్డి, గొడవర్తి బాబి, తదితరులు చిన్నారి హేమాక్షిని అభినందించి ఘనంగా సత్కరించారు.

ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో రెసిడెన్సీ ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో 23వ వార్డు కౌన్సిలర్ సేపేని సురేష్ కుమార్ దంపతులు నిర్మించిన శ్రీ సాయిరూప స్టార్ రెసిడెన్సీని శనివారం పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జి దవులూరి దొరబాబు, వైసిపి సీనియర్ నాయకులు దవులూరి సుబ్బారావులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రైల్వే స్టేషన్ బస్టాండ్ సెంటర్ కావడంతో ఇక్కడ వసతి కోసం ప్రైవేట్ యాజమానులు అధిక రేట్లు పెట్టి ఇబ్బందికి గురి చేస్తున్నందున, సామాన్య ప్రజలకు సైతం ధరలు అందుబాటులో ఉండేలా సేవలను అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్ (చిన్ని), కౌన్సిలర్ బలుసు వాసు, నాయకులు కంటే జగదీష్ మోహన్, వల్లూరి దొరబాబు, గోలి వెంకట అప్పారావు చౌదరి, మాజేటి కృష్ణ, లయన్స్ క్లబ్ నాయకులు చిత్తలూరి వీర్రాజు (రాజా), మేకా శ్రీనివాసరావు, కర్రి ఆదినారాయణ రెడ్డి, అమలకంటి శ్రీనివాసరావు, కాపుగంటి పైడి రత్నం, కూటమి నాయకులు అందుగుల జార్జి చక్రవర్తి, కాళ్ళ రవీంద్ర పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవిత చరిత్రపై రచనా పోటీలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా శనివారం మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎండియుడబ్ల్యుఎ) ఆధ్వర్యంలో అంబేద్కర్ జీవిత చరిత్రపై ప్రతిభా పోటీలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో అసోసియేషన్ కో ఆర్డినేటర్ రెడ్డి గిరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిభ చాటారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ నెల 14 జరిగే అంబేద్కర్ జయంతి సభలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కన్నీడి వెంకట రమణ, కుసుమ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కమిడి ఈశ్వరీబాయి, రొక్కం లోవరాజు, కోశాధికారి విప్పర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పతకాలు సాధించిన పిఠాపురం బాక్సర్స్

ప్రజాశక్తి-పిఠాపురం

7వ రాష్ట్రస్థాయి యూత్ ఉమెన్ బాక్సింగ్ పోటీలలో పిఠాపురం బాక్సర్స్ పతకాలు సాధించారని కోచ్ పి.లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎపి బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు పర్యవేక్షంలో శనివారం విశాఖపట్నం పోర్టు స్టేడియంలో జరిగిన 7వ రాష్ట్రస్థాయి యూత్ ఉమెన్ బాక్సింగ్ పోటీలలో జె.ఐశ్వర్య సూర్య దీపిక రజత పతకం, 70 కేజీల విభాగంలో ఎస్ఎస్ వైష్ణవి కాంస్య పతకం సాధించారన్నారు. వీరిని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి.శ్రీనివాస్ కుమార్, కె.పద్మనాభం అభినందించారు.

అవార్డు ప్రదానం చేసిన గుజరాత్ సీఎం భూపేంద్రభాయ్ పటేల్

విసి ప్రసన్నశ్రీకి 'రత్నసింహ్‌జీ మహీదా' అవార్డు

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విసి ఎస్.ప్రసన్నశ్రీకి గుజరాత్ సిఎం భూపేంద్రభాయ్ పటేల్ "రత్నసింహ్‌జీ మహీదా మెమోరియల్ అవార్డు"ను ప్రదానం చేశారు. గుజరాత్‌లోని నర్మదా జిల్లా రాజ్‌పిప్లాలో ప్రతిష్ఠాత్మక సామాజిక సంస్కర్త, విద్యావేత్తలు, గిరిజనుల సంక్షేమానికి అంకితం చేసిన దివంగత రత్నసింగ్‌జీ మహిదా జ్ఞాపకార్థం ఈ అవార్డును ఈ ఏడాది నుంచే ప్రారంభించారు. దేశవ్యాప్తంగా గిరిజనలు అభివృద్ధికి కృషి చేసిన నన్నయ విసి ఎస్.ప్రసన్నశ్రీ, బిర్సాముండా గిరిజన విశ్వవిద్యాలయం విసి మధుకర్బాయ్ ఎస్.పృథ్వీలకు అవార్డులను ప్రదానం చేశారు. అవార్డు గ్రహీత ప్రసన్నశ్రీ మాట్లాడుతూ రత్నసింహ్‌జీ మహీదా అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు. గిరిజనాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. రత్నసింహ్‌జీ మహీదా అవార్డు అందుకున్న విసి ప్రసన్నశ్రీకి విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

ప్లాస్టిక్ వ్యర్థాలను అరికట్టాలి

ప్రజాశక్తి -కరప

ప్లాస్టిక్ వ్యర్థాలను అరికట్టడం ప్రజలను చైతన్యపరిచినప్పుడే సాధ్యమవుతుందని మండల పంచాయతీ విస్తరణ అధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. శనివారం నడకుదురు, పెద్దాపురపాడు, కొరుపల్లి గ్రామాలలో చెత్త సేకరణ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, వాడిన ప్లాస్టిక్ వ్యర్థాలను డ్రైనేజీ, పంట కాలువల్లోని వెయ్యరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వరిజ, వీరభద్రరావు, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

చురుగ్గా ఉపాధి హామీ పనులు

ప్రజాశక్తి-కిర్లంపూడి

మండలంలోని శృంగరాయునిపాలెంలో ఉపాధి పనులు చురుగ్గా సాగుతున్నాయని ఉపాధి జెఇ కుమారి, టెక్నికల్ అసిస్టెంట్ ఎం.సునీత తెలిపారు. శనివారం ఆమె పనులను పరిశీలించారు. రెండు వర్కులు గాను 155 మంది కూలీలు కాలువ పనులు చేపట్టినట్టు తెలిపారు. వారి వెంట గొడె బాల కరణం, బూరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్ ఉన్నారు.

పంటతో పాటు పాడి అవసరం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

రైతుల ఆర్థికాభివద్ధికి పంటతో పాటు పాడి ఎంతో ముఖ్యమని ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి అన్నారు. ఆయన శనివారం మండలంలోని లింగంపర్తి, సిరిపురం, పేరవరం, భద్రవరం, పెద్దనాపల్లి, ఎర్రవరం గ్రామాలలో ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న పశువుల నీటి తొట్టెల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు విశేష కృషి చేస్తోందన్నారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి చిక్కాల రాజరాజేశ్వరి, మాజీ జెడ్‌పిటిసి జ్యోతుల పెదబాబు, కూటమి నాయకులు పెంటకోట మోహన్, పలివెల వెంకటేష్, ఎంపిడిఒ కెవి.సత్యనారాయణ ఉన్నారు.

అంతిమ సంస్కారం గౌరవప్రదంగా ఉండాలి

ప్రజాశక్తి - కొత్తపేట

కైలాస భూమి ప్రారంభ కార్యక్రమంలో ఎంఎల్ఎ సత్యానందరావు, ఎంపీ హరీష్

జీవిత మజిలీలో అంతిమ సంస్కారం కూడా గౌరవప్రథంగా ఉండాలని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట బోడిపాలెం వంతెన దిగువన సుడిగుండాల పాయ వద్ద ఏర్పాటు చేసిన కైలాస భూమిని ఎంపీ హరీష్ మాదుర్, జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్ లతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ 2012లో శ్రీకారం చుట్టుకుని నేడు నా చేతుల మీదుగా భవనాలను ప్రారంభించానన్నారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు నంబూరి వీర వెంకటరెడ్డియ్య కృషి అభినందనీయమన్నారు. ఈ కైలాస భూమి అభివృద్ధి చేయడానికి సహకరించిన లైన్స్ క్లబ్ సభ్యులు నంబూరి రెడ్డయ్య, బాదం ఐ బ్యాంక్ నిర్వాహకులు బాదం బాలకృష్ణ, దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఎంపీ నిధులు ఇచ్చిన హరీష్ మధూర్‌కు, నిధులు కేటాయించిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎంఎల్ఎ సత్యానందరావు ధన్యవాదాలు తెలియజేశారు, ఎంపీ హరీష్ చేతుల మీదుగా కైలాస రథాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు, ఆకుల రామకృష్ణ, బూసి జయలక్ష్మి భాస్కరరావు, చిలువూరి సతీష్ రాజు, పాలూరి సత్యానందం, ముత్యాల బాబ్జీ, మిద్దే ఆదినారాయణ, ధరణాల రామకృష్ణ, కంఠంశెట్టి చంటి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్,పల్లి శాంతి, బీర ఇస్సాక్, వీళ్ళ మారుతి ప్రసాద్, డిఎస్‌పి సుంకర మురళీమోహన్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాత తహశీల్దార్ కార్యాలయ స్థలం పరిశీలన

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట పాత పోలీస్ స్టేషన్ వద్ద గల పాత తహశీల్దారు కార్యాలయ స్థలాన్ని, భవనాన్ని పెద్దాపురం ఎంఎలఎ నిమ్మకాయ చినరాజప్ప శనివారం పరిశీలించారు. సామర్లకోట సబ్ రిజిస్టర్ కార్యాలయం సామర్లకోట-పెద్దాపురం ఎడిబి రోడ్డులోని పట్టణానికి దూరంగా మాజేటి నగర్లో అద్దె భవనంలో కొనసాగుతుండగా, సామర్లకోట పట్టణ ప్రజలకు అందుబాటులోనికి తెచ్చేందుకు ప్రస్తుతం ఖాళీగా ఉన్న పాత తహశీల్దారు కార్యాలయాన్ని, ప్రక్కన గల ఖాళీ స్థలాన్ని ఎంఎల్ఎ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మార్పు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. ఆయన వెంట తహశీల్దార్ కె.చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి పట్టణ కార్యదర్శి బడుగు శ్రీకాంత్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్ (చిన్ని), కౌన్సిలర్ బలుసు వాసు, నాయకులు కంటే జగదీష్ మోహన్, వల్లూరి దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

PASSPORT MISSING

I, Shaik Sharif, S/o Kalemastan Vali, Resident of D.No.3-88-1, Tadimalla, Nidadavole, W.G.Dist., Now E.G. District, AP., I have Lost my **Passport No: U3383446** on Date **08.04.2025.** Misplaced while Renovation of My Own Home, Shifting to another Rented Home in Tadimalla Village. So please issue a New Passport.

If any one found please inform to my **Mobile Number : 72859 20080.**

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 80/2023

Between:

Ramba Sanyasirao & another ***...Petitioners***

AND

Tatavarthi Surya Kumar & Others ***...Defendants***

D-4: Gadamsetty Mohana Siddeswara Swamy, S/o. Srinivasulu, Hindu, aged about 58 years, Business, R/o. D.No. 45-47-25, Ambedkar Nagar, Thadithota, Rajamahendravaram, E.G.Dist., ***...4th Defendant***

పై నెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 24-4-2025వ సం॥రం తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.అప్పారావు, అడ్వకేట్

రాజమండ్రి రాజమహేంద్రవరం

తేది:12-4-25 సెల్: 9849713577